7-8-1992 శుక్రవారం 12 పేజీలు సంపుటి : 63 సంచిక :32 విడిప్రతి : రు. 2.00 లు

# జమీన్‌రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

పత్రికా రచయిత కావాలి

'జమీన్‌రైతు'లో పనిచేయుటకు ఒక సహాయ సంపాదకుడు కావలెను. జర్నలిజంలో డిగ్రీ/డిప్లొమా, వ్యాఖ్యానము గలిగిన అనుభవం వున్నవారైతే మంచిది. అభిరుచి, శ్రద్ధాసక్తులు కలిగిన విద్యావంతులైన వారెవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. నెల్లూరు జిల్లా వారికి ప్రాధాన్యత వుంటుంది. అర్హతను బట్టి మంచి వేతనం

జమీన్‌రైతు, సంపాదకుడు,
నెల్లూరు- 524 001:
ఫోన:27354.

**తొలగింపు?**

డాక్టర్ డివిఎల్
రవీంద్ర రెడ్డి
సంగీతం
వెంకటు రెడ్డి,
డి. శ్రీనివాస్!

# మంత్రి మండలిలో ఈ వారమే మార్పులు?

**కొత్తముఖాలు?**

పసల
ఆలపాటి,
పి సుధీర్,
షబ్బీర్ ఆలి,
జోగయ్య

వినాయకుడి పెళ్లి మాదిరి వాయిదా పడుతూ వస్తున్న రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ ఈ వారంలో జరిగి పోవచ్చని ఒక వదంతి. ఇప్పటికి ఇటువంటి వారాలు ఏ పదికిపైనో గడిచిపోయాయి. ఎప్పటికప్పుడు మంత్రివర్గ విస్తరణ జరిగి పోయినట్లే కన్పిస్తున్నది కాని, జరగటం లేదు. ముఖ్యమంత్రి మొన్న ఢిల్లీకి పోయినప్పుడు కూడా ఈ విషయం ప్రధానితో ప్రస్తావించడానికి ప్రయత్నించారు. కాని వీలు కాలేదు. పది నిముషాలకు పైన మాట్లాడడానికి కుదర లేదట. తిరిగి రేపు ఉదయం (8తేది)ఢిల్లీ వెళ్లనున్నారు. ఈ పర్యటనలో ఏ సంగతి తేల్చుకునే వస్తారని చెప్తున్నారు.

17 నుంచి కాని 19 నుంచి కాని రాష్ట్ర శాసనసభా సమావేశాలు ప్రారంభం కానున్నాయి. అసెంబ్లీ మొదలయ్యేలోగా మంత్రివర్గ విస్తరణ చేస్తానని ముఖ్యమంత్రి చెప్పి వున్నారు. ఆ మాట నిలబెట్టుకోవడం కోసం కాకపోయినా, సభలో తగిన సైన్యాన్ని సమాయత్తం చేయడానికైనా విస్తరణ జరిగి తీరాలి. అసమ్మతి ఉధృతి ఫలితంగా ఈసారి శాసనసభా సమావేశాలు వేడివేడిగా వుండబోతాయి. మెడికల్ కాలేజీల సమస్య వుండనే వుంది. పలు అవినీతి ఆరోపణలపైన చర్చ జరుగుతుంది. విమర్శలు సహజంగానే ఈసారి ముఖ్యమంత్రిపై కేంద్రీకరింప బడతాయి. వీటిని ప్రతిఘటించ డానికి, ప్రతి జవాబు ఇవ్వడానికి తగిన ఏర్పాట్లు చేయాలి. శాసన సభ్యుల నుంచి మద్దతు పొందాలి. వారు చర్చలలో పాల్గొనేట్లు చేయాలి. అసమ్మతి, సమ్మతీయుల పట్ల ముఖ్యమంత్రి ప్రవర్తనలో స్పష్టమైన తేడా అంటూ వస్తేగాని అది సాధ్యం కాదు. అందర్నీ ఒకే దృష్టితో చూస్తే – ఇక ఎవరు మాత్రం ఉత్సాహంగా విమర్శలను ఎదుర్కొంటారు. అందువల్లే అసెంబ్లీ లోగా మంత్రివర్గ విస్తరణ చేయడం జరుగుతుందని అంచనా.

పివి అంగీకరిస్తే ముగ్గుర్ని తొలగించి, ఏడెనిమిది మందిని చేర్చుకుంటారని చెప్తున్నారు. ఉద్వాసన జాబితాలో రెవిన్యూ మంత్రి శ్రీ డివిఎల్‌రవీంద్ర రెడ్డి, శ్రీ సంగీతం వెంకట రెడ్డి, శ్రీ డి. శ్రీనివాస్‌ల పేర్లు ప్రముఖంగా విన్పిస్తున్నాయి. రవీంద్ర రెడ్డి, వెంకట రెడ్డిలిద్దరికీ ముఖ్యమంత్రితో మాటలు లేవు. శత్రువుల మాదిరి వ్యవహరిస్తున్నారు. చెన్నారెడ్డి పిలుపునందుకొని పరుగులు పెట్టే చెంగారెడ్డి, రోశయ్యలు మాత్రం సర్దుకపోయినట్లున్నారు. అదీగాక, రాజకీయ వ్యూహం ప్రకారం రాజశేఖర రెడ్డి అనుచరులను మాత్రమే దెబ్బకొడ్తారని అంచనా. ఆ దృష్టితో చూసినపుడు డి. శ్రీనివాస్ తొలగింపు నుంచి మినహాయింప బడవచ్చు.

కొత్తగ గా మంత్రులయ్యేవారిలో శ్రీ పసల పెంచలయ్య, శ్రీ ఆలపాటి ధర్మారావు, శ్రీ షబ్బీర్ ఆలి, శ్రీ పి. సుధీర్ కుమార్ పేర్లు విన్పడుతున్నాయి. సుధీర్ విషయంలో ప్రధాని సమ్మతి అవసరం. ఎందువల్లనో ప్రధానికి, శివశంకర్‌కు మధ్య సత్సంబంధాలు లేవు. కాపునాయకులలో శ్రీ సంగీతం వెంకటరెడ్డిని తొలగిస్తారు కాబట్టి, హరిరామజోగయ్యకు అవకాశం ఇవ్వవచ్చునని పరిశీలకుల భావన.

8 తేది పివిని కలిసి వచ్చిన తర్వాత, ఒకటి రెండు రోజులలోనే మంత్రి వర్గ విస్తరణ విషయమై నిర్ణయంలు జరిగిపోతుంది. ఇప్పుడు మార్పులు జరగకుంటే మళ్లీ సెప్టెంబరు నెలాఖరు వరకు ఆ ప్రస్తావనే రాదు.

ప్రధానమంత్రి విశాఖ సభలో అసమ్మతి నాయకులకు చురకలు వేస్తూ మాట్లాడి వెళ్లిన తర్వాత ముఖ్యమంత్రి వర్గీయులు చాలా సంతోషంగా వున్నారు. ఇప్పట్లో, నాయకత్వ మార్పు ఆలోచనే లేదన్న వాస్తవాన్ని ప్రధాని ఆ రూపంలో ప్రకటించి వెళ్ళారని వారు భావిస్తున్నారు. ఆ ధైర్యమే విస్తృత స్థాయిలో మంత్రివర్గ మార్పులకు ప్రేరణ అనుకోవచ్చు.

**ఇంజనీరింగ్ కాలేజీలు అనుమానమే!**

# మెడికల్ కాలేజీలు మూడైనా మిగుల్తాయా?

సుప్రీంకోర్టు తీర్పు, మెడికల్ కాలేజీల పాలిట యమపాశమై పోయింది. హైకోర్టులోనూ పలుకేసులు దాఖలైనాయి. 12తేది ఈ కేసులన్నీ ఫుల్‌బెంచ్ ముందు విచారణకు వస్తున్నాయి. అడ్మిషన్లపై ఇప్పటికే హై కోర్టు స్టే ఇచ్చింది. దాన్ని కొనసాగించేది, లేనిదీ 12 తేది తేలిపోతుంది. అయితే క్యాపిటేషన్ ఫీజుపై దేశంలోని అత్యున్నత న్యాయస్థానం అంత స్పష్టంగా తీర్పు చెప్పిన తర్వాత, కాలేజీలలో ఎనేషన్లు ప్రాథమిక హక్కులకే భంగకరమని వ్యాఖ్యానించిన తర్వాత ఇక ఆ విధానంలో వృత్తి విద్యాకళాశాలలను నడపజూడడం రాజ్యాంగ బద్ధం కాదని న్యాయ నిపుణుల భావన. హై కోర్టులలోని కేసులు ఏ మలుపు తిరిగినా, సుప్రీంకోర్టు వరకు విషయం వెళితే, అంతిమ నిర్ణయం అటే వుంటుంది తప్ప వేరు కాదు.

ఈ పరిస్థితి గమనించే రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ కళాశాలల మంజూరు ఉత్తర్వును ప్రక్కన పెట్టింది. 12 తేది హై కోర్టు తీర్పును బట్టి వాటిపై నిర్ణయం జరగాలి. తీర్పు ఏదైనా ఆ కాలేజీలు ఇక అనుమానమే. దరఖాస్తు చేసిన వారిలోనూ ఇక పెద్ద ఉత్సాహం కన్పించక పోవచ్చు.

ఇప్పటికే మంజూరైన 12 మెడికల్ కాలేజీల పరిస్థితి సందేహమే! క్యాపిటేషన్ ఫీజు దండకుండా కాలేజీలు నిర్వహించేందుకు ఎందరు ముందుకు వస్తారు. పరువుకు భయపడి మాత్రమే నడపాలి. ఇప్పుడు వెనక్కు తగ్గితే, కేవలం కాలేజీల రూపంలో వ్యాపారం చేయడానికి ప్రయత్నించారన్న నింద పైన పడుతుంది. దానికి వెరచి ముందుకు

కొరవ 6 పేజీలో

మ్యారేజి సీజన్
సందర్భముగా లేటెస్ట్ డిజైన్లు
వచ్చి ఉన్నవి

సూటింగులు, షర్టింగులు, సఫారీస్

జెంట్స్ రెడీ మేడ్స్
షర్ట్స్, ట్రౌజర్స్, జీన్స్, కుర్తా – పైజమా సెట్స్

విమల్ జంక్షన్

కావుడీధి – నెల్లూరు

శ్రీ నారాయణవనం రియల్ ఎస్టేట్స్
పద్మావతి కాలని
పొగతోట – నెల్లూరు

అయ్యా!

మా యొక్క పద్మావతి కాలనీలో స్కీము మెంబర్లుగా చేరియున్నవారికి తెలియచేయడమేమనగా, మేము సదరు భూమిని చదును చేసి ప్లాట్లు వేయుచున్నాము. కావున మీరు మీ యొక్క ప్లాటును రిజర్వు చేసుకొనవలెను. 10.8.92 తేది నాటికి స్కీము వాయిదాలు పూర్తిగా కట్టియున్న మెంబర్లకు మాత్రమే రిజర్వేషన్ వర్తించును. మీ ప్లాటు మీరు రిజర్వు చేసికొనిన తరువాత ప్లాటు అభివృద్ధి పరచు కొనుటకు (చెట్లు పెంచుకొనుటకు) మా వాచ్‌మెన్‌లు వున్నారు.

NOTE: ప్లాట్లు రిజర్వేషన్ 15.8.92 తేది నుండి ప్రారంభించబడును. 10.11.92 తేదీన బంపర్ డ్రా – హీరో హోండా ప్రైజ్ వున్నది.

శ్రీ నారాయణవనం రియల్ ఎస్టేటు

మేనేజిమెంటు

